TRENDING నాట్యమే ఊపిరి – కళాశ్రీ రుచి గుప్తా

Search...








# సుబ్బుమామయ్య కబుర్లు!

0

BY అచ్చంగా తెలుగు ON DECEMBER 23, 2016 తెలుగుబాల

**సుబ్బుమామయ్య కబుర్లు!**

**గురువుగారు**

"గురుబ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః"

అన్న ఈ శ్లోకం మీరు ఇంట్లోనో, స్కూల్లోనో వినుంటారు కదూ! గురువు అంటే మనకు చదువు చెప్పేవాడు. చక్కగా చదువుకుంటేనే మనం జీవితంలో పైకి వస్తాం.

గురువంటే కాషాయవస్త్రాలు కట్టుకుంటాడని, పెద్ద గడ్డం ఉంటుందని..అంతేగాక ఆశ్రమాల్లో పిల్లల చేత విద్యాభ్యాసం చేయిస్తూ ఉంటాడని అనుకుంటున్నారు అవునా? నిజమేలే మీరు కథల్లో అలా విని ఉంటారు. లేదా టీవీల్లో, సినిమాల్లో చూసి ఉంటారు.. కదా! కానీ మీకు స్కూల్లో తెలుగు, లెక్కలు, సామాన్యశాస్త్రం మొదలైన సబ్జెక్ట్స్ చెబుతారే వాళ్లుకూడా గురువులేనర్రా! అందుకే మనం సెప్టెంబరు అయిదవ తేదీని గురుపూజాదినోత్సవంగా జరుపుకుంటాం. అన్నట్టు ఆ రోజు డా సర్వేపల్లి రాధాకృష్ణ గారు జన్మించిన రోజుకూడా (ఆ మహానుభావుడి గురించి అమ్మను, నాన్నను అడిగి తెలుసుకోండి)!


గురువులేని విద్య గుడ్డి విద్య అంటారు. అంటే ఓ పద్ధతి ప్రకారం, మెళకువలతో, సూత్రాలతో, సులువులతో విద్య నేర్పేది గురువుగారే! అందుచేత మనం తరగతిలో ఆయన చెప్పే పాఠం అల్లరిచేయకుండా శ్రద్ధగా వినాలి, ఆకళింపు (అర్థం అమ్మానాన్నల్ని అడగండి) చేసుకోవాలి.

దేవతల గురువేమో బృహస్పతి..మరి రాక్షసులకు? శుక్రాచార్యుడు. అవతార పురుషులకి కూడా గురువులున్నారర్రా! శ్రీరాముడికి వశిష్ఠుడు, శ్రీకృష్ణుడికి సాందీపని గురువులే! అందుకే వాళ్లు మానవావతారమెత్తిన మహానుభావులయ్యారు. అర్జునుడు విలువిద్యలో అంత గొప్ప సవ్యసాచి కావడానికి కారణం ఎవరనుకున్నారు? ద్రోణాచార్యుడే! తనకు విద్య నేర్పనన్నాడని, ద్రోణాచార్యుడి మట్టిబొమ్మను

గత సంచికలు


Select Month

సరికొత్తగా...


JANUARY 23, 2017 0
నాట్యమే ఊపిరి – కళాశ్రీ రుచి గుప్తా


JANUARY 23, 2017 0
సినీగేయ రచయిత భువనచంద్ర గారితో ముఖాముఖి


JANUARY 23, 2017 2
సేవా రత్న – అయ్యదేవర విజయ భాస్కరరావు


JANUARY 23, 2017 1
శ్రీధరమాధురి – 35

JANUARY 23, 2017 0
కార్టూనిస్ట్ రామకృష్ణతో ఇంటర్వ్యూ

మీరు మెచ్చినవి ...

MAY 22, 2014 19
// అవాంఛితం //

MARCH 23, 2016 12
మనోధైర్యమే గెలుపు

MAY 22, 2016 12
రెండు నిశ్శబ్దాలు

JUNE 22, 2016 8

పెట్టుకుని విలువిద్య నేర్చుకున్నాడు ఏకలవ్యుడు. ఏకాగ్రతతో గొప్పకార్యాన్ని సాధించాడు. చరిత్రలో నిలిచిపోయాడు.

పరమానందయ్యగారనే ఓ మహాపండితుడైన గురువుకు ఏడుగురు తెలివి తక్కువ శిష్యులుండేవారు. వాళ్లతో ఆయన ఎన్ని తిప్పలు పడ్డాడో పగలబడి నవ్వుతూ చూడాలంటే, పరమానందయ్య శిష్యులకథ సినిమా చూడాల్సిందే! మీ పెద్దవాళ్లనడిగి ఓ ఆదివారంనాడు ఆ సినిమా తప్పక చూడండి. మనం మాత్రం అలా ఉండకూడదే! ఏరోజు పాఠాలు ఆరోజు చదువుకుంటూ, చక్కని ఆటలు ఆడుతూ శరీరాన్నీ, మనసును చురుగ్గా ఉంచుకోవాలి. మెదడుకెప్పుడూ పజిల్స్, తికమకలెక్కలు, సుడోకులతో మేత అందించాలి. అప్పుడే అది పాదరసంలా ఉంటుంది. అందరిలో మనకు తగిన గుర్తింపు తీసుకువస్తుంది.

మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవోభవ అన్నది ఆర్యోక్తి. తల్లి, తండ్రి తర్వాత గురువులనూ దైవసమానంగా పూజించాలని మన సంస్కృతి చెబుతోంది. వచ్చే మాసం స్నేహం గురించి మాట్లాడుకుందాం సరేనా? ఉంటాను మరి!

మీ మామయ్య

**ప్రతాప వెంకట సుబ్బారాయుడు.**

## అభిప్రాయాలు

0 అభిప్రాయాలు

**0 Comments** Sort by **Oldest**



Add a comment...

Facebook Comments Plugin

Powered by Facebook Comments

SHARE.

RELATED POSTS

JANUARY 22, 2017 0
స్నేహం

JANUARY 22, 2017 0
బాల గేయాలు

DECEMBER 23, 2016 0
జామకాయలు – చిట్టి చిలకలు

LEAVE A REPLY

Your Comment

మళ్ళీ వసంతం

MARCH 22, 2014 7
భైరవ కోన (జానపద నవల- మొదటి భాగం) – రచన :భావరాజు పద్మిని

FACEBOOK

అచ్చంగా తెలుగు
20,033 likes




TWITTER

Tweets by @AcchamgaTelugu

Acchamga Telugu @AcchamgaTelugu
పిల్లల పట్ల మరీ కఠినంగా ఉండకండి!
పిల్లలకు క్రమశిక్షణ అలవర్చడం అవసరమే. అలాగని మరీ ఇంట్లో మిలట్రీ రూల్స్... fb.me/8ubfKixai
2h

Acchamga Telugu @AcchamgaTelugu
fb.me/8EpAYCyvH
12h

Acchamga Telugu @AcchamgaTelugu
టీటీడీకి శుభలేఖ పంపండి... శ్రీవారి దీవెనలు పొందండి

అక్షింతలు, కుంకుమ, కంకణం, ఆశీర్వచన పత్రిక, 'కల్యాణసంస్కృతి'... fb.me/8kWfrGpcF
06 Feb

Acchamga Telugu @AcchamgaTelugu
మేఘ సందేశం (దేవులపల్లి కృష్ణశాస్త్రి):

Embed View on Twitter

Your Name

Your Email

Your Website

POST COMMENT

## గత సంచికలు

Select Month

## హాస్యవల్లరి

DECEMBER 23, 2016 0
కంప్యూటర్కామెడీ చిప్స్

DECEMBER 23, 2016 0
రేపటి కథ

DECEMBER 22, 2016 0
2016 లో…

## వ్యక్తిత్వ వికాసం

JANUARY 22, 2017 0
జీవితంలో అతి ముఖ్యమైన విషయం?

NOVEMBER 22, 2016 0
మానసిక ఒత్తిడి

OCTOBER 22, 2016 0
స్వసానుభూతి (SELF PITY)

SEPTEMBER 22, 2016 0
పోటీతత్వం

JULY 22, 2016 0
ఇష్టం వుంటే కష్టం ఉండదు

మా గురించి · రచనలకు విజ్ఞప్తి · ప్రకటనలకు సంప్రదించండి